


తెలుగువారి ఆత్మగౌరవం కోసం, ప్రాణత్యాగం చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహా పురుషుడు
- శ్రీ పొట్టి శ్రీరాములు


# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com


## పాఠకులకు విజ్ఞప్తి :

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.


సంపుటి : 01 | సంచిక : 14 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 11-10-2020 ) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## 'జగనన్న కానుక' అనేకంటే కూడా 'మోదీ - జగనన్న గారి కానుక ' అంటే బాగుంటుంది : పవన్ కళ్యాణ్



న్యూస్ ( జనస్వరం ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే జగనన్న కానుక మీద పవన్ కళ్యాణ్ గారు ట్విట్టర్ వేదికగా కామెంట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 60% నిధులు ఇస్తున్నపుడు కేంద్రం పేరుని కూడా వాడకుండా తమ పేర్లు వేయడం చాలా దారుణం అన్నారు.

## జనసేన పార్టీ, జనసేనాని మీద అసభ్యజాలంగా పోస్టులు చేస్తే దగ్గరలో ఉన్న స్టేషన్ లో ఫిర్యాదు చేయండి : శాంతి ప్రసాద్ సింగలూరి



న్యూస్ ( జనస్వరం ) : ఈ మధ్య కాలంలో జనసేన పార్టీ మీద, అధినేత మీద అసభ్య పదజాలంతో సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఈ ఘటనల్ని ఖండిస్తూ జనసేన పార్టీ లీగల్ సెల్ సభ్యులు శాంతి ప్రసాద్ సింగలూరి గారు జనసైనికులకు న్యాయ సలహా అందించారు. ఎవరైనా అసభ్యజాలంగా పోస్టులు పెడితే చర్యలు తీసుకోమని ( వివరాలు 3 లో )

## గ్రేటర్ ఎన్నికలు... బరిలోకి జనసేన పార్టీ



తెలంగాణ ( జనస్వరం ) : త్వరలో హైదారాబాద్ GHMC ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు జనసేన పార్టీ సిద్ధం అవుతోంది. అందుకు గాను జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 50 డివిజన్లకు పార్టీ కమిటీలను నియమించింది. ఈ కమిటీలను పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆమోద ముద్ర వేశారు. జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ఆధ్వరంలో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టి విజయవంతంగా పూర్తి చేసింది. గత కొన్ని వారాలుగా ఈ ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. కమిటీలు ఎంపిక... కార్యకర్తల అభీష్టం ప్రకారమే జరగాలని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఈ ఎంపికలు జరిపినట్లు పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ ఎన్.శంకర్ గౌడ్, శ్రీ బి.మహేందర్ రెడ్డి, శ్రీ రామ్ తాళ్లూరి, గ్రేటర్ హైదరాబాద్ కమిటీ అధ్యక్షులు శ్రీ రాజలింగం తెలిపారు. అలాగే జనసేన పార్టీ మ్యానిఫెస్టో కొరకు జనసైనికులు, ఇతరులు తమ సూచనలు తెలపాలని సోషల్ మీడియా వేదికగా తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా జనసేన పార్టీని బలోపేతం చేస్తామని జనసేన నాయకులు తెలిపారు.

## కరోనా కష్టకాలంలో యూజీసీ పరీక్షలు పెట్టడం సబబు కాదు_ _ _ నెల్లూరు జనసేన నాయకులు గునుకుల కిషోర్




జనస్వరం ( నెల్లూరు ) : కరోనా కష్టకాలంలో ఎగ్జామ్స్ ఏమిటంటూ సింహపురి విశ్వవిద్యాలయంకి సంబంధించిన దాదాపు 200 మంది విద్యార్థులు జిల్లా కార్యాలయానికి వచ్చి జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి మనుక్రాంత్ గారికి తమ సమస్యలను తెలియజేయవలసిందిగా అభ్యర్థించారు. జనసేన నాయకులు కిషోర్ గునుకుల మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే ఎగ్జామ్స్ నిర్వహించి మిగిలిన వారికి సమయం తీసుకుని వీలైతే నిర్వహించండి లేకపోతే ప్రమోట్ చేయండి అని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తరుణంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ సెమిస్టర్ పరీక్షలు అనౌన్స్ చేయటం ద్వారా తల్లిదండ్రులు విద్యార్థులు భయాందోళనకు గురిచేసింది. గత నెలలో నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థులు 8 మంది కరోనా సోకింది. ఎంతో వ్యయ ప్రయాసకు గురి అయి వారు వైద్యం చేయించుకున్నారు. రేపు నిర్వహించబోయే విద్యార్థులకు అందరికీ కరోనా టెస్టు నెగిటివ్ వస్తేనే ప్రవేశానికి అనుమతి కలిపిస్తారా లేకపోతే ఒకవేళ వారికి కరోనా వస్తే, వాళ్ళ వైద్య ఖర్చులు యూనివర్సిటీ వారే భరిస్తారా లేకపోతే వారికి బీమా సౌకర్యం కల్పిస్తారా తెలియ చేయవలసి ( వివరాలు 4 లో )

## తమ స్వంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు చేసిన గొటివాడ జనసైనికులు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం జిల్లా సబ్బవరం మండలం గొటివాడ నుంచి గాలిభీమవరం వెళ్లే మార్గంలో రోడ్డు చాలా ఏరియాలో గుంతలు పడి చాలా ప్రమాదకరంగా ఉంది. ప్రభుత్వం కాని, స్థానిక నాయకులు, అధికారులు సైతం ఎవరు పట్టించుకోవటం లేదు. పలుమార్లు అధికారులకు వినతి అందించినా లాభం లేదని వాపోయారు. అందువలన ఈ పరిస్థితులు ( వివరాలు 4లో )

## మెగా ఫ్యామిలీ, పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత జీవితం మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన దీపిక కడారి మీద పోలీసు ఫిర్యాదు చేసిన జనసైనికులు



రామచంద్రాపురం ( జనస్వరం ) : దీపిక కడారి అనే మహిళ సోషల్ మీడియా ద్వారా నిన్న మెగా ఫ్యామిలీ మీద మరియు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారిని సంప్రదించి రామచంద్రపురం నియోజకవర్గం జనసేనా నాయకులు, జనసైనికులుఆధ్వర్యంలో రామచంద్రపురం పట్టణం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. దీపిక కడారి అనే మహిళ చేసిన అనుచిత వ్యాఖ్యలకు మా రామచంద్రపురం నియోజకవర్గం జనసైనికులు చాలా బాధకు గురి అవడంతో ఆమె పై చట్టరీత్యా తగు చర్య తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సంపత్, బుంగా రాజు, రాంబాబు నాయుడు ఇతరులు పాల్గొన్నారు.




సంపాదకీయం

# మన చదువులు - ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు

కడప జిల్లాకు చెందిన శ్రీనివాస్ ఇంట్లో ఆర్థికపరిస్థితి బాగోలేకపోవడంతో 10వ తరగతిలోనే చదువలకు స్వస్తి చెప్పి, కుటుంబాన్ని పోషించడం కోసం కులీ పనులకు వెళ్ళడం మొదలుపెట్టాడు. చిత్తూరు జిల్లాకు చెందిన మురళి బీటెక్ చదివి కూడా తిరుపతి నుండి రంగంపేట వరకు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అదే జిల్లాకు చెందిన మరొక యువకుడు నాగార్జున ఎంబిఏ చదివి ఉద్యోగ అవకాశాలు లేక ఒక కిరణషాప్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కిరణ్ ది కూడా ఇంచుమించు ఇలాంటి పరిస్థితే. దీనితో అతనికున్న ఎకరం పొలంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

శ్రీనివాస్, మురళి మరియు కిరణ్ ఇలా ఒక ప్రాంతానికి చెందిన యువత మాత్రమే కాదు, రాష్ట్రంలో అన్నీ ప్రాంతాల్లో ఏ యువతిని అడిగిన, ఏ యువకుణ్ణి అడిగిన ఇదే పరిస్థితి. కొందరు చదివిన చదువులకు ఉద్యోగాలు లేక పనులుకెళ్తే మరికొందరు ఉద్యోగం చేయడానికి కావల్సిన మెళకువలు లేకపోవడంతో పనుల్లో చేరగా ఇంకొందరు చదువుకోవడానికే వారి ఆర్థిక పరిస్థితి సరిగ్గా ఉండేది కాదు. చదివిన చదువులకు ఉద్యోగాలు లేక కొందరు, ఉన్న అతి కొద్ది ఉద్యోగాలకు కావల్సిన మెళకువలు లేకపోవడంతో మరికొందరు, చదుకోవడానికి ఆర్థిస్తోమత లేక ఇంకొందరు... ఇలా రాష్ట్రంలోని చాలామంది యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా కులీ పనులు, వ్యవసాయ పనులు, ఆటోలు నడుపుకుంటూ, ట్యూషన్ లు చెప్పుకుంటూ బతుకు వెళ్లదీస్తున్నారు. మరికొందరు వేరే ప్రాంతాలకు/రాష్ట్రాలకు వలసలు వెళ్ళిపోతున్నారు.

కళాశాల యునివర్సిటీ స్థాయిల్లో విద్య ప్రమాణాలు పెంచి తద్వారా ఉద్యోగం సాధించుకోవడానికి కావల్సిన మెళకువలు చెప్పడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యింది. ప్రస్తుత రాష్ట్రంలో గల దాదాపు అన్నీ కళాశాలలు యునివర్సిటిల్లో చదువులు అంతంత మాత్రమే. చదివిన చదువులకు, చేయబోయే ఉద్యోగాలకు సంబంధం లేకుండా తయారయ్యింది పరిస్థితి. విద్యార్థి చదివిన చదువులకు, తాను చేయబోయే ఉద్యోగానికి ఏమాత్రం పొంతనలేదు.

దేశ రాష్ట్రాల్లో ఈ పరిస్థితి మారాలి. నాయకులు మార్చాలి. యుద్ధ ప్రాతిపదికన చదువుల మీద నిర్ణయాలు తీసుకొని, మెరుగైనవిద్యతో పాటు దానికి సంబంధించి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలి. అప్పుడే దేశమైన, రాష్ట్రమైన అభివృద్ధి పథంలో ముందుకెళ్తుంది. ఇప్పుడున్న యువతకు/విద్యార్థులకు కావలిసింది మూస పద్ధతితో కూడిన చదువులు కాదు. యువత తమను తాము మెరుగుపరచుకునే విధంగా, వాళ్ళు ఉద్యోగం చేయడమే కాదు, పరిశ్రమలు స్థాపించి మరో నలుగురికి ఉద్యోగం ఇచ్చేలా తయారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఎంతైనా ఉంది. అప్పుడే వలసలు, నిరుద్యోగిత, విదేశాలకు వెళ్ళే యువతను దేశ రాష్ట్రాల్లోనే ఉండే విధంగా చేయగలం. ఒక దేశ సామెత ప్రకారం "ఒక దేశం యొక్క నిజమైన సంపద, ఆ దేశ యువతే" అని అనడంలో ఎటువంటి సందేహం లేదు. మరి అలాంటి యువతను నిరుద్యోగులుగా, కూలీలుగా మార్చే ప్రభుత్వాలు మారాలి. రాజకీయ విధానాలు మారాలి. మన దేశ రాష్ట్ర రాజకీయాలు వారి భవిష్యత్తుకు గొడ్డలి



లాంటిది కాకూడదు. ఒక దేశం యొక్క నిజమైన పెట్టుబడి, ఆ దేశంలో గల విద్యమీద పెట్టడమే. ఒక ఇంజినీర్, ఒక డాక్టర్, ఒక న్యాయవాది, ఒక ఉపాధ్యాయుడు, ఒక పోలీసు, ఒక వ్యాపారవేత్త.... ఇలా అన్నింటికీ చదువుతో ముడిపడుంది. ఒక పోలీసు సక్రమంగా విధులు నిర్వహిస్తే, సమాజంలో దొంగతనాలు దోపిడులు అన్యాయాలు తగ్గుముఖం పడతాయి. ఒక న్యాయవాది న్యాయం వైపు నిల్చి వాదిస్తే ధర్మం గెలుస్తుంది. ఒక డాక్టర్ అన్ని జాగ్రత్తలతో రోగిని పరీక్షించి వైద్యం చేస్తే, రోగి కోలుకుంటాడు. ఒక ఉపాధ్యాయుడు విద్యను, పరీక్షల్లో మార్కులు ర్యాంకులు సంపాదించే సాధనంగా కాకుండా... విద్యార్థి అభివృద్దే, దేశ అభివృద్ధి అని తలచి భోదించినప్పుడే దేశ రాష్ట్ర ముఖచిత్రం మారుతుంది.

చదివే స్థాయిలో రిజర్వేషన్ ఉంచొచ్చు కానీ, ఉద్యోగాల ఎంపిక అర్హత విషయంలో రిజర్వేషన్ కు అంతా ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం లేదు. అన్ని ఉద్యోగాల్లో కాకపోయినా, ఉన్నతస్థాయి (ఆఫీసర్ స్థాయి) ఉద్యోగాల్లో రిజర్వేషన్ వీలైతే పూర్తిగా తొలగించే (వీలులేనప్పుడు క్రమక్రమంగా ఆఫీసర్ స్థాయి ఉద్యోగాల్లో రిజర్వేషన్ శాతం తగ్గించే) విధంగా చర్యలు తీసుకొని ప్రతిభకే పట్టం కడితే... అప్పుడు నిజంగా అర్హత కలిగిన నిరుద్యోగులు మాత్రమే ఎంపిక అవుతారు. ఆవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తద్వారా రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఇవన్నీ జరగాలంటే తక్షణమే ప్రభుత్వము అవలంబిస్తున్న విద్యా విధానాలను ఎంతైనా మార్చాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల శాతాన్ని పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యర్థులకు కనీస వసతులు కల్పించాలి. ప్రైవేట్ పాఠశాలలను అదుపులో ఉంచి, మార్కులు ర్యాంకులు వెనుక పరిగెత్తే సంస్కృతిని మార్చల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్నిచోట్ల విద్యను వ్యాపారం చేసే ప్రైవేట్ వ్యక్తులను, సంస్థలను అదుపులో ఉంచేలా చర్యలు తీసుకోవాలి. విద్య అనేది తప్పకుండ ప్రభుత్వ పరిధిలో ఉంచాల్సిన అతి ముఖ్యమైన విషయం.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల/కళాశాలలో నాణ్యమైన విద్యను భోధించే వైపుగా అడుగులేయాలి. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థికి వృత్తి విద్య కోర్సులతో పాటు, విద్యార్థి యొక్క ఇష్టం వైపుగా అడుగులేసే విధంగా ప్రోత్సహించాలి. తద్వారా విద్యార్థి చదువులు ముగిశాక, ఉద్యోగాలు వెతుక్కునే పరిస్థితి రాదు. విద్యార్థి చదువులో ఉండగానే వారు భవిష్యత్తులో ఏమి కావాలో, దానికి ఇప్పటినుండే ఏమి చేయాలో అనే ఒక స్పష్టమైన అవగాహన వస్తుంది. ఒక ప్రావీణ్యం కలిగిన ఇంజినీర్ బ్రిడ్జ్/ రహదారి నిర్మిస్తే అది కొన్ని సంవత్సరాలపాటు నిలుస్తుంది. అరకొర చదువులు చదివి, డిగ్రీలు సంపాదించి తద్వారా వారికి తెలిసిన రాజకీయ నాయకుల ద్వారా లేదా ఆర్థికస్తోమత బాగుంటే, ఉద్యోగానికి కావల్సిన అర్హతలు లేకపోయిన డబ్బులు కట్టి, ఉద్యోగాలు కొనుక్కొని ఇంజినీర్లు, డాక్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు అయితే దేశం రాష్ట్రం అభివృద్ధి వైపు ప్రయాణించలేవు.

ప్రపంచంతో మన యువత పోటీ పడేలా ఎప్పటికప్పుడు, మన విద్య విధానాలను సమీక్షించుకుంటూ.. ఏమైనా మార్పులు చేర్పులు అవసరమైతే మన విద్య విధానాల్లో అవి అవలంబించి తద్వారా ప్రపంచానికి అవసరమయ్యే యువతను, నైపుణ్యాన్ని సాధించే దిశగా అడుగులేయాలి. ఎప్పటికప్పుడు విద్యార్థుల చేత సెమీనార్లు నిర్వహిస్తు, వారిని ప్రభుత్వ అభివృద్ధిలో భాగం చేస్తూ వారి నిర్ణయాలు పరిగణలోకి తీసుకోవాలి. గ్రామమండల స్థాయిల్లో విద్యర్థులను భాగస్వామ్యం చేసి, వాళ్ళను వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయాలి. పాఠశాల స్థాయి నుండే వారికి సేవాగుణం అలవరచాలి. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ఒక ప్రత్యేక పాఠాన్ని ప్రవేశపెట్టాలి. దానికోసం ఇప్పుడున్న ఉపాధ్యాయిని/ఉపాధ్యాయులను అన్నీ విధాలుగా ప్రోత్సహించి వాళ్ళను సన్నద్ధం అయ్యేలా చూడాలి. విద్యార్థి దశలోనే పిల్లలకు మానవతా విలువలు నేర్పించాలి. తద్వారా సమాజంలో జరిగే అత్యాచారాలు, ఆడవారి మీద దాడులు తగ్గుముఖం పడతాయి.

ప్రభుత్వ పాఠశాల/కళాశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుడు/ఉపాధ్యాయునులు వాళ్ళ సొంత బిడ్డల వలె విధ్యార్థులకు భోదించి జాగ్రత్తలు తీసుకోవాలి. కొంతమంది కేవలం నెల జీతం అందుకొని, కేవలం విద్య అనేది పాఠ్యాంశ పుస్తకాలకే సంబంధించినది, మార్కులు ర్యాంకులకు సంబంధించినది అనే అభిప్రాయాన్ని వీడనాడలి. ఉపాధ్యాయులు భోదించిన విషయాలే విద్యార్థులకు అతి ముఖ్యం కనుక ఉపాధ్యాయుల్లో ఉన్న ఇలాంటి కొంతమంది కేవలం జీతం కోసం అనే ఆలోచన వీడనాడి ఒక దేశానికి అవసరమయ్యే విద్యార్థులను తయారుచేస్తున్నాం అని భావించాలి.

నేటితరం తల్లిదండ్రులు కూడా పిల్లల మీద ఒత్తిడి లేకుండా చేసి, వాళ్ళను వారి భవిష్యత్తుకు సంబంధించి స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించాలి. మార్కులు ర్యాంకులు చుట్టూ పిల్లల విధ్యాభ్యాసాన్ని చూడకూడదు. వారు మానసికంగా ఎదిగేవిధంగా, సొంత నిర్ణయాలు తీసుకునేలా వాళ్ళకు వివిధ విషయాల పట్ల అవగాహన కలిపించే విధంగా చొరవ చూపాలి. చదువంటే కేవలం ఉద్యోగం తెచ్చుకొని తద్వారా సంపాదించే డబ్బు అనే భ్రమలోనుండి బయటకు వచ్చి చూడాలి. మన చదువులు, ఒకరు పెట్టిన కంపెనీలో ఉద్యోగం చేయడానికే కాదు.... మన విద్యార్థులే/యువతే స్వతహాగా ఒక కంపెనీ పెట్టి నలుగురికి ఉద్యోగం ఇచ్చి ఉపాధి కలిగించేలా మన విధ్యావిధానాలు మర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ విధంగా మన దేశ రాష్ట్ర యువతను ప్రోత్సహించాలి. మన దేశ యువత ఇక్కడే ఉండి, వివిధ సాఫ్ట్వేర్ సంస్థలను, కంపెనీలను, చిన్నతరహా మధ్యతరహా పరిశ్రమలను స్థాపించి విదేశీయులు సైతం మన కంపెనీల్లో పనిచేయడానికి, మన దేశం వైపు చూసే పరిస్థితి తీసుకురావాలి. మన దేశ రాష్ట్ర జ్ఞాన సంపద అయిన మన దేశ దేశ యువతను వేరే దేశాలకు పోకుండా, మన దేశ అభివృద్ధికే తోడ్పడేలా, వారికి ఇక్కడే మంచి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి.

ప్రపంచంలో ఏదైనా కొత్త ఆవిష్కరణ జరిగిందంటే, ఇతర దేశాల వైపు చూసే మన దేశ ప్రజల పరిస్థితి మారాలంటే, మన దేశం రాష్ట్రంలో గల విద్యర్థులకు పాఠశాల స్థాయి నుండే వారికి ప్రయోగాలు, ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించాలి. ప్రపంచ మార్కెట్ మనవైపు చూసేలా మన కొత్త ఆవిష్కరణలు జరగాలి. విద్యర్థులను శాస్త్రవేత్తలుగా ఎదిగేలా తద్వారా మానవాళికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేసేలా పాఠశాల స్థాయి నుండే మొదలయ్యే విధంగా తోడ్పాటు అందించాలి. ఈ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మన భారతదేశాన్ని జ్ఞాన భారతంగా చూసే రోజులు కనిపిస్తాయి. ఈ విధంగా దేశం రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే, ప్రపంచ దేశాల ముందు భారతదేశం అగ్రగామిగా నిలుస్తుంది. అది నాణ్యమైన విద్యతోనే సాధ్యం అవుతుంది"

చివరగా "అవసరం ఒక కొత్త ఆవిష్కరణకు ఎలా అయితే దారితీస్తుందో", "నాణ్యమైన విద్యవిధానం, ఉత్తమ విలువలు" ఒక దేశ భవిష్యత్తును మారుస్తాయి అని అనడంలో ఎటువంటి సందేహం లేదు.

By
కొన్నిపాటి రవి
ట్విట్టర్ ఐడి : @KPR_India

## రాజోలులో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న సుబ్రమణ్యంకు NRI జనసైనికుల ఆర్థిక సహాయం



రాజోలు ( జనస్వరం ) : రాజోలు నియోజకవర్గం లక్కవరం గ్రామంలో క్యాన్సర్ తో బాధపడుతున్న బోనం సుబ్రహ్మణ్యం అనే వ్యక్తికి ఎన్నారైలు మండేల బాబి నాయుడు మరియు వారి మిత్రులు ఓబిలి సురేష్, ధనరాజ్, పవన్, మణి, బాలాజీ, దుర్గ, మరియు వారి స్నేహితులు కలిసి అమ్మ నాన్న పవన్ కళ్యాణ్ మా దేవుడు పవర్ స్టార్ గల్ఫ్ కార్మికులు గ్రూపు ద్వారా పవన్ కళ్యాణ్ గారి అడుగుజాడల్లో నడుస్తూ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో 15 వేల రూపాయలు అందజేయడం జరిగింది.

## పేద కుటుంబానికి అండగా జనసేన



టెక్కలి ( జనస్వరం ) : టెక్కలి మండలంలోని గూడెం గ్రామం జనసైనికుడికి పార్టీ శ్రేణులు అండగా నిలిచారు. జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త అయినటువంటి కోరలాన చిన్నారావు తండ్రి వరధారావు గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో జనసేన నాయకులు కూరాకుల యాదవ్, అట్టాడ శ్రీధర్ లు శనివారం చిన్నారావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఒక బస్తా బియ్యం తోపాటు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే చిన్నారావుకు ఎల్లప్పుడూ తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.

## జనసేన పార్టీ, అధినేత మీద అసభ్యజాలంగా పోస్టులు పెడితే ఫిర్యాదు చేయండి

( మొదటి పేజీ తరువాయి )

సదరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయమని కోరారు. ఫిర్యాదు చేయదలచిన వారు, సదరు వ్యక్తి యొక్క సోషల్ మీడియా అకౌంట్ లోకి వెళ్ళి, వారి అకౌంట్ ఐడెంటిఫికేషన్ అడ్రసు కాపీ చేయండి మరియు ఏ పోస్టు అయితే అభ్యంతరకరంగా ఉంటుందో, సదరు పోస్టు URL ఐడెంటిఫికేషన్ కోడ్ కూడా కాపీ చేసి, రిపోర్ట్ లో ఉదహరించాలి. అలాగే సదరు పోస్టు వలన, ఇరు వర్గాలు, పార్టీలకు చెందిన వ్యక్తుల మధ్యన ఘర్షణ వాతావరణం మరియు శత్రుత్వభావం ఏర్పడేలా చేస్తుందని తెలియ చేస్తూ, అటువంటి పోస్టు వలన ఒక వర్గం, పార్టీలకు చెందిన వారి మనోభావాలు తీవ్రంగా గాయపడినాయని తెలియచేస్తూ, మీ యొక్క మనోభావాలు కూడా గాయపడినాయి అని ఉదహరించటం చేయాలి.

సదరు పోస్టుకి చెందిన అకౌంట్ మరియు పోస్టు స్క్రీన్ షాట్స్ కూడా తీయాలి. అదే విషయం వీడియో రూపంలో ఉంటే, దానిని కూడా పూర్తిగా ఒక సిడీ/డివీడి పైన రికార్డు చేసి, సదరు స్క్రీన్ షాట్స్ ఫోటోలు (వీలైనంతవరకూ కలర్ ఫోటోలు) మరియు సిడీ కాపీని జత చేస్తూ మీ మీ స్థానిక పోలీసు స్టేషన్లలో కానీ, లేదా మీ దగ్గర సైబర్ నేరాలు పోలీసు స్టేషన్ ఉన్నచోట, సదరు పోలీసు స్టేషన్ లో కానీ రిపోర్టు మీ పేరు, పూర్తి వివరాలతో దాఖలు చేయండి.

సదరు విదేశాలలో ఉండి చేసిన పోస్టులు సెక్షన్.67 ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, 2000 ప్రకారం మరియు సెక్షన్లు.504, 505(2), 506, 507 ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం నేరంగా పరిగణించబడతాయి. అ యా సెక్షన్లు అ యా సందర్భాలను బట్టి నిర్ణయించబడతాయి. కాకపోతే ప్రస్తుతం ఈ నేరాలు అన్నీ కూడా తేలికగా బెయిల్ పొందగలిగే నేరాలు. కాబట్టి నిందితులకు వెంటనే బెయిల్ లభించే అవకాశం ఉంది అని నిరాశ పడవద్దు. ఖచ్చితంగా విచారణ తరువాత శిక్షలు పడతాయి.

దయచేసి ఇకనుంచి సోషల్ మీడియా పోస్టులు పైన అభ్యంతరం ఉన్నవారు పై విధంగా మీ అంతట మీరుగా కేసులు నమోదు చేయించండి. ఇందుకోసం లీగల్ సెల్ వారి అనుమతులు కోసం వేచి చూడనక్కర లేదు. మీకు ఎటువంటి సందేహాలు, ఇబ్బందులు ఉంటే, మమ్మల్ని సంప్రదించండి, ఖచ్చితంగా మేము తదనుగుణంగా స్పందించి మీకు సహాయ, సహకారం అందిస్తాము జనసేన పార్టీ లీగల్ సెల్ తరపున అని అన్నారు. నమోదు చేసే కేసులలో, నిందితులు విదేశాలలో ఉన్నా సరే, ఇక్కడ కేసులు పెట్టవచ్చు. సదరు కేసులను డియస్పీ స్థాయి అధికారులు విచారణ చేయటం జరుగుతుంది.

ఇకనుంచి మీరు స్వతంత్రంగా వ్యవహరించ వచ్చును. కుదిరితే రిపోర్టు కాపీని మా లీగల్ సెల్ కి కూడా పంపించండి రికార్డు అవసరాల కోసం. లేకపోతే శతఘ్ని టీం వారికైనా పంపించండి.

## 40 రోజులకు రోడ్డు పాడైపోవడం ఏమిటి ? : నర్సిపట్నం జనసేన నాయకులు



నర్సీపట్నం ( జనస్వరం ) : జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజన్న వీర సూర్య చంద్ర ఆరోపించారు. నర్సీపట్నం నుండి కేడీపేట వైపు వెళ్లే రోడ్డు మార్గం విస్తరణ పనులు ఈ మధ్యనే చేపట్టారు. కానీ, రోడ్డు వేసి 40 రోజులు గడవక ముందే వేసిన రోడ్డు అప్పుడే గుంతలు పడి పోయి ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. కొత్తగా రోడ్డు వేయడం ఏమిటి అప్పుడే పోవడం ఏంటి అని ఆ రోడ్డు మీదుగా ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఈ సమస్యను మా వద్దకు తీసుకువచ్చారు. మేం వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన వెళ్ళి పరిశీలించగా నిజమేనని తేలింది. నర్సీపట్నం నుండి కేడీపేట వెళ్లే రోడ్డు మార్గం రోడ్డు విస్తరణ పనులు చేపట్టి 40 రోజులు పై పడింది. ఒక దగ్గర నుంచి విస్తరణ చేసుకుంటూ కొత్త రోడ్డు వేస్తూ వెళ్తున్నారు కానీ వేసిన రోడ్డు అప్పుడే గుంతలు పడిపోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. సంబంధిత అధికారులు వీటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు, నాణ్యతా నిర్ధారణ చేయకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారు ?రోడ్డు వేసుకుంటూ వెళితే చివరకు వెళ్లేసరికి ఏ విధమైన నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఈ విధంగా రోడ్డు వేసినట్టయితే చివరకు వెళ్లేసరికి వేసిన రోడ్డు వేసినట్టే గుంతలు పడుకుంటూ వస్తుంది. ఇటువంటి ఉదాసీనత వ్యవహరించే రోడ్డు కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి తదుపరి ప్రజాధనం దుర్వినియోగం పాల్పడుతున్నటువంటి అధికారులపై దానికి సహకరిస్తున్న నాయకులపై విచారణ చేపట్టి రోడ్డు నాణ్యతతో కూడినటువంటి రహదారులు నిర్మించేలా పై స్థాయి అధికారులకు ఫిర్యాదు అందిస్తున్నామని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నర్సీపట్నం రూరల్ అధ్యక్షుడు ఊడి చక్రవర్తి నర్సీపట్నం టౌన్ ప్రధాన కార్యదర్శి కొప్పాక కళ్యాణ్, నాతవరం మండలం నాయకులు వెంకటరమణ గొలుగొండ మండలం నాయకులు దొరబాబు పాల్గొన్నారు.

## నర్సింగపల్లిలో మౌలిక సదుపాయాలు కల్పించండి : టెక్కలి జనసైనికులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : టెక్కలి నియోజకవర్గం నర్సింగపల్లి పంచాయతీ సమస్యలపై ఎంపిడిఓ కార్యాలయంలో పరిపాలన అధికారి హెచ్ వీ రమణమూర్తికి గురువారం జనసేన పార్టీ నాయకులు కూరాకుల యాదవ్, అట్టాడ శ్రీధర్ లు వినతిపత్రం అందజేశారు. టెక్కలి మండలం నర్సింగపల్లి పంచాయితీ నందు ఎస్సి కాలనీలో నివసిస్తున్న అనేక కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోక ఇబ్బందులకు గురవుతున్నాయి. త్రాగు నీటి సదుపాయాలు లేక ప్రజలు అల్లాడుతున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్లక్ష్యం వలన అనేక వ్యాధులు ప్రబలుతున్నాయి. డ్రైనేజిలు లేక ఇళ్లలోని మురికి నీరు వీధుల్లోకి వ్యాపించి నిల్వ ఉండిపోవడంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. గ్రామ పెద్దలు పలుమార్లు ఈ సమస్యలపై గ్రామ అధికారుల వద్ద మొర పెట్టుకున్నా పట్టించు కోవటం లేదని వాపోతున్నారు. ఈ సమస్య పై ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి జనసేన సాయం : బాడిశ మురళీకృష్ణ



జగ్గయ్యపేట ( జనస్వరం ) : జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామంలో నివసిస్తున్నటువంటి నిరుపేద కుటుంబం పల్లపు శ్రీను రిక్షా తొక్కుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూన్నారు. ఒక ఆక్సిడెంట్ లో తన కాలికి పెద్ద గాయమై నడవలేని స్థితిలో ఉండటం వలన కుటుంబం గడవటం చాలా కష్టమైన పరిస్థితి లో ఉండటంతో ఈ విషయాన్ని గమనించిన గండ్రాయి గ్రామానికి చెందిన జనసేన నాయకులు పొట్లకాయల నాగయ్య ఆ కుటుంబాన్ని దత్తత తీసుకొని గత నెల రోజులుగా వారికి నిత్యావసరా వస్తువులు ఇస్తున్నారు. అలాగే ఈ రోజు కూడా నాగయ్య ఆధ్వర్యంలో సరుకుల పంపిణీలో భాగంగా జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ అతన్ని పరామర్శించి మురళీకృష్ణ చేతుల మీదుగా వారికి 25 కేజీల బియ్యం మరియు నెలకు సరిపడ నిత్యావర సరుకులు, కూరగాయలు అందించడం జరిగింది. అలాగే మురళీకృష్ణ మరియు మండల నాయకులు తులసి బ్రహ్మం వారిక వైద్య ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## కొంచం ఆట — కొంచం మాట వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టిన జనసేన నాయకులు పీలా రామకృష్ణ



వైజాగ్ ( జనస్వరం ) : విశాఖ పశ్చిమ నియోజకవర్గం జనసేన ఇంఛార్జి పీలా రామకృష్ణ గారు వినూత్న కార్యక్రమం చేపట్టారు. జనసేన పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేసే దిశగా, యువతను ఒక చోట చేర్చి కొంచం ఆట – కొంచం మాట అదే మన క్షేత్ర స్థాయి పార్టీ నిర్మాణానికి పునాది బాట. అనే కార్యక్రమంను విశాఖ పారిశ్రామిక ప్రాంతంలో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం విజయవంతం అయింది.

## కరోనా కష్టకాలంలో యూజీసీ పరీక్షలు పెట్టడం సబబు కాదు

( మొదటి పేజీ తరువాయి )

చేయవలసి ఉంది. ఎగ్జామ్స్ లేవు ప్రమోట్ అయిపోయాం తర్వాత సెమిస్టర్స్ కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఇది తీవ్ర మానసిక ఒత్తిడులకు గురి చేస్తుంది. సెమిస్టర్ మొత్తం ప్రిపేర్ అయిన సిలబస్ కేవలం 15 రోజుల వ్యవధి మాత్రమే ఇచ్చి ఎగ్జామ్స్ రాయడం రాయమని చెప్పడం సబబు కాదు. విక్రమ సింహపురి యూనివర్సిటీ కింద దాదాపు 100 కళాశాలలు ఉన్న పరిస్థితుల్లో వీరందరికీ రవాణా సౌకర్యాలు కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. కరోనా తీవ్రత ఇంకా తగ్గని పరిస్థితుల్లో ఎగ్జామ్స్ నిర్వహించడం శ్రేయస్కరం కాదు కాబట్టి యూనివర్సిటీ వారు ఆలోచించి ఎగ్జామ్స్ రద్దు చేయడం లేకపోతే కనీసం వాయిదా వేయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. జనసేన పార్టీ తరఫున, విద్యార్థులు,తల్లిదండ్రుల తరఫున తెలియజేస్తున్నాము. వైస్ ఛాన్సలర్ గారు సరైన నిర్ణయం తీసుకోని పక్షంలో ఈ వారంలో యూనివర్సిటీ ముట్టడి చేస్తామని కూడా గునుకుల కిషోర్ తెలియజేశారు. జనసేన నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో మనుక్రాంత్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్ తో జనసేన నాయకులు డాక్టర్ అజయ్, అంకిత, రవి, JSP యూత్ వింగ్ సభ్యులు, ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్, సుచిత్ మరియూ సిహపురి యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



అనంతపురం ( జనస్వరం ) : ఉరవకొండ నియోజకవర్గ స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఏ విధంగా ముందుకు వెళ్లాలి.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తగిన సూచనల గూర్చి స్థానిక చౌడేశ్వరి దేవాలయ ప్రాంగణంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు అవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ బలోపేతం గూర్చి చర్చించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకు అందని, తొలగించిన పింఛన్లు : జనసేనపార్టీ నాయకులు గానిగ బాషా



కర్నూలు ( జనస్వరం ) : కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల కేంద్రంలో వృద్ధులకు ఇస్తున్న వృధ్యాప్య పింఛన్లను ప్రభుత్వం కొన్ని అనర్హులుగా ప్రకటించి తొలగించారని ఇంతవరకు ఎటువంటి విచారణలు చెయ్యకుండా పింఛన్ అందక పోవడంతో అర్హులైన వృద్ధులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని అర్హులను గుర్తించి పింఛన్లు అందించాలని జనసేనపార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లతరబడి పింఛన్ పొందుతున్న వృద్ధులకు కొందరికి రేషన్ కార్డ్,లేదని కొందరికి ఆధార్ కార్డ్ లో వయస్సు 60సం. కంటే తక్కువ వుందనే కారణంచేత పండు ముసలి వారిని పింఛన్ అందించకపోవడం దారుణమని అన్నారు, నెల వారి పింఛన్ మీద ఆధారపడి జీవించే వృద్ధులు దాదాపు 10 నెలల నుంచి కాళ్ళు అరిగేలా సచివాలయాల చుట్టూ తిరుగుతున్న ప్రయోజనం లేదన్నారు. కూలి పనులు చెయ్యలేక వేరే దారి కనపడక నరకయాతన అనుభవిస్తు కార్యాలయాలకు తిరుగుతుంటే వారికి అధికారులు డి ఆర్ డి ఏ కార్యాలయం నుంచి ఎటువంటి సమాచారం రాలేదని చెప్పి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం కొన్ని నిబంధనలకు పింఛన్ ఏరివేత సర్వే చేపట్టారని కానీ అందుకు అనుగుణంగా లేకపోయినా చాలా మంది పింఛన్ కోల్పోయారని గోనెగండ్లలో తొలగించిన 470 పింఛన్లను విచారించి అర్హులైన వృద్దులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. అదేవిధంగానే ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి సంవత్సరం అవ్వ తాతలకు రూ.250 పింఛన్ పెంపులో ఇంకా పెంచకుండా ఇస్తున్నారని పింఛన్ పెంచి నాలుగు నెలలు కలిపి ఇవ్వాలన్నారు.

## జగనన్న విద్యాకానుకపై నిప్పులు చెరిగిన కువైట్ జనసైనికుడు కంచన శ్రీకాంత్



కువైట్ ( జనస్వరం ) : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్కూల్ విద్యార్థులకు అందించే జగనన్న విద్యాకానుకపై కువైట్ జనసైనికుడు కంచన శ్రీకాంత్ నిప్పులు చెరిగారు. ప్రభుత్వ పథకాలకు తమ వ్యక్తిగత పేర్లు పెట్టుకోవడం బాధాకరం అయితే, ఇచ్చే వస్తువులకు కూడా తమ పార్టీ రంగులు వేసుకోవడం చూస్తుంటే వారి అభద్రతా భావం కనిపిస్తోంది అన్నారు. చిన్న పిల్లలకు ఇచ్చే విద్యా వస్తువులు మీద మీ పేర్లు, పార్టీ రంగులు వేసుకోవడం సిగ్గు చేటు అన్నారు. కొందరు వైసీపీ నాయకులు మాట్లాడటం చూస్తూంటే ఆంధ్రప్రదేశ్ లో జగన్మోహన్ రెడ్డి గారే మొట్టమొదటగా విద్యని అందిస్తున్నట్లు చెప్పుకోవడం హాస్యాస్పదం. మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు విద్యా హక్కు అని ఈ నాయకులకు తెలియకపోవడం మన దౌర్భాగ్యం. చిన్న పిల్లల మెదడులో ఇప్పటి నుంచే వారి పార్టీ రంగులు, నాయకుల పేర్లు పలికించేలా చేయడం దారుణం అన్నారు. గతంలో రోజా గారు మాట్లాడుతూ చంద్రబాబు గారు చేసిన పబ్లిసిటీ పిచ్చిని విమర్శించిన రోజా గారికి తమ పార్టీ వాళ్ళు చేస్తున్న పిచ్చి పబ్లిసిటీ కనిపించడం లేదా ? రోజా గారు అన్నట్లే వాళ్ళ నాన్న ఆస్తిలో నుంచి తీసుకొని పథకాలు ఇస్తున్నారా, శవాల మీద చిల్లర ఏరుకునే పనులు అని విమర్శించిన నాడు, నేడు చేసే పనులు కనిపించకపోవడం శోచనీయం అన్నారు. అంబటి రాంబాబు గారు మాట్లాడుతూ తమ పేర్లు ప్రజల్లో నానకపోతే తరువాత పట్టించుకోరని అని విమర్శలు చేసినారు. మరి ఇపుడే వాళ్ళ పార్టీ వాళ్ళే ఇలాంటి పిచ్చి పబ్లిసిటీ చేయడం చూసి ప్రజలు నవ్వుతున్నారన్నారు. పథకాలకు జాతీయ నాయకుల పేర్లు పెట్టడానికి వీరికి ఎందుకు మనసు ఒప్పడం లేదో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.

## పూతలపట్టులో అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీదేవికి ఆర్థిక సహకారం అందించిన జనసేన నాయకులు దేవా కిషోర్



చిత్తూరు ( జనస్వరం ) : పూతలపట్టు నియోజకవర్గం మాదిరెడ్డి పల్లి గ్రామము ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీదేవి అనే ఒక నిరుపేద మహిళలకు ఆర్థిక సాయంగా జనసేన పూతలపట్టు నాయకులు సి.ఎల్. దేవా కిషోర్ 15000 వేల రూపాయలు సాయం చేయడం జరిగింది. దేవా కిషోర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు.

## తమ స్వంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు చేసిన గొటివాడ జనసైనికులు

( మొదటి పేజీ తరువాయి )

గమనించిన గొటివాడ జనసేన నాయకులు ఇరోతి తరుణ్ కుమార్ మరియు గొటివాడ జనసేన కార్యకర్తలు ఆధ్వర్యంలో కేసరబొగ్గు, పిక్క వేసి మరమత్తు చేయటం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ నాయకులు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, ప్రజల అవసరాలను పట్టించుకోవడం లేదని అన్నారు.

## నియోజకవర్గంలో ఉన్న చెత్త కుప్పలను పట్టించుకోరా ??? : పోలిశెట్టి చంద్రశేఖర్



రామచంద్రపురం ( జనస్వరం ) : రామచంద్రపురం మున్సిపాలిటీ కొత్తూరు డంపింగ్ యార్డ్ నందు రోడ్డు సగం భాగం వరకూ పోడవునా చెత్త ను విచ్చలవిడిగా వేయడం జరిగింది ఇలాంటివి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇతర ప్రాంతాలకు తరలించాలని ఈ సమస్య పై జనసేన పార్టీ, బిజేపి పార్టీ ల ఆధ్వర్యంలో ఈ రోజు గళం ఇచ్చి ప్రశ్నించడం జరిగింది. గతంలో మన మంత్రివర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలక్రిష్ణ గారు స్వచ్ఛ రామచంద్రపురం, స్వేచ్ఛారామచంద్రపురం అని రకరకాల స్టేట్మెంట్ ఇవ్వడం జరిగింది. ఇది స్వచ్ఛా రామచంద్రపురమా? చెత్త రామచంద్రపురమా? అని మేము ఈ డంపింగ్ యార్డ్ రోడ్డు పొడవునా సగం రోడ్డు వరకూ చెత్త ని చూసి అడుగుతున్నాం అని నియోజకవర్గ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు అన్నారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల చాలా మంది ఈ దారిన వెళ్ళే వాళ్ళు అందరూ కూడా చాలా ఇబ్బందులు పడుతూ, ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీని ప్రక్కనే ఉండే పశువులు కూడా చెత్తా చెదారాన్ని తింటూ అవి కూడా ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా ఈ చుట్టుపక్కల పంటపొలాలు ఉన్నాయి.తినుబండారాలు కూడా నాశనం అయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన స్వచ్ఛా రామచంద్రపురం స్వేచ్ఛా రామచంద్రపురం అని చెప్పడం లో చాలా హాస్యాస్పదంగా ఉంది. ఇలాంటి దాన్ని ముందు తొలగించిన తర్వాత ఆయన నోటి నుండి స్వచ్ఛా రామచంద్రపురం రావాలి తప్ప అప్పటి వరకు కూడా మేము ఖచ్చితంగా ఖండిస్తున్నాం మా జనసేన పార్టీ కూడా దీన్ని ఖండిస్తుంది. అని కూడా తీవ్రంగా తెలియజేస్తున్నాం అని రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు మీడియా పూర్వకంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బుంగారాజు గారు, బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రావు గారు, పలివెల రాజు గారు మరియు తదితర జనసేన, బిజేపి నాయకులుపాల్గొన్నారు.

## జనసేన ప్రెస్ నోట్స్

మన నుడి - మన నది వెబినార్ ( గతవారం ) :

### ప్లాస్టిక్ వ్యర్థాలతో జల వనరులను విచ్ఛిన్నం చేస్తున్నాం - వినోద్ భోదంకర్, నరేంద్ర చుగ్

» ప్లాస్టిక్ వ్యర్థాలను పారేయడం వల్ల అవి కాలువల ద్వారా నదుల్లో,సముద్రాల్లో కలిసి జల జీవ రాశికి విషాహారంగా మారుతున్నాయి. సముద్రాలు రుతుపవనాల ద్వారా మనకి వర్షాలు ఇస్తుంటే మనం మాత్రం ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం.

» ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణం, నీరు ఏ స్థాయిలో కలుషితం అవుతున్నాయో తెలియజేడానికి ఇదో ఉదాహరణ గృహ అవసరాల నిమిత్తం మనం వాడే ప్లాస్టిక్, వ్యర్థాలుగా మారి నీటిలో చేరి రిజర్వాయర్ల వద్ద ఇలా చేరుతుంది. సాగర మిత్ర ఫౌండేషన్ ద్వారా గత కొన్నేళ్లుగా ఈ వ్యర్థాలను తీసేవేయడం, యువత విద్యార్థులని ఈ కార్యక్రమంలో భాగస్వాములని చేయడం చేస్తున్నాం.

» సముద్రాలలో చేరుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు వెయ్యేళ్లయినా అలానే ఉండిపోతాయి. చిన్న చిన్న ముక్కలుగా మారినా కూడా ప్లాస్టిక్ రూపాంతరం చెందడం కానీ భూమిలో కలిసిపోవడం కానీ జరగదు సముద్ర జీవాల మనుగడకి విఘాతం కలుగుతుంది వీటివల్ల.

» ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా నగరాల శివారుల్లో ఏర్పడిన డంప్ యార్డులు 10రోజుల పాటు కార్మికులు సమ్మె చేయడంవల్ల యూరోప్లో రోడ్లపై గుట్టల్లా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు ఈ వ్యర్థాలు నాళాల ద్వారా నీటి సరస్సులను, సముద్రాలను పూర్తిగా కలుషితం చేస్తున్నాయి.

» చెట్లు మనకి 50% ప్రాణ వాయువుని ఇస్తాయి. సముద్రాలు 50% ప్రాణ వాయువుని ఇస్తాయి ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా సూర్య రశ్మి కూడా వెళ్లలేనంతగా కలుషితం అయ్యాయి. సముద్రాలు అంతిమంగా మనం చేస్తున్న తప్పులకి మనమే శిక్ష అనుభవిస్తున్నాం

» ప్లాస్టిక్ ని కొనే హక్కు మనకి ఉంది అని భావిస్తే - ఆ ప్లాస్టిక్ ని సరిగా వినియోగించి పర్యావరణాన్ని కలుషితం కాకుండా చూసుకోవాల్సిన భాద్యత కూడా మనదే.

» ప్లాస్టిక్ వ్యర్థాలు పక్షులని, నీటిలో ఉండే జీవ రాసుల్ని ఎలా బలి తీసుకుంటున్నాయో వీటిని చూస్తే అర్ధం అవుతుంది మనం పిల్లలు చిన్న ప్లాస్టిక్ మూత తెలియక మింగేసిన తల్లడిల్లిపోతారు. ఇక ఈ నోరు లేని మూగ జీవాల పరిస్థితి ఊహాకి కూడా అందదు.

» సమస్య ఏమిటో గుర్తించాం. పరిష్కారం కూడా అతి సులభమైనదే. ఇంట్లో తడి ప్లాస్టిక్, పొడి ప్లాస్టిక్ ని వేరుగా చేసి ఒక చోట మూట కట్టి వాటిని సాగర మిత్ర ద్వారా సేకరిస్తాం విద్యార్థులు ఎవరి ఇంట్లో వారు ఈ ప్లాస్టిక్ ని వేరు చేసుకొని సాగర మిత్రాకి అందిస్తున్నారు.

» విద్యార్థుల ద్వారా సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను సాగర మిత్ర ఫౌండేషన్ ద్వారా గోడౌన్లో నిలువ చేసి పునరుత్పత్తి చేయడానికి వినియోగిస్తున్నాం. వ్యర్థాలని నీటిలో కలపడం అనేది రెడ్ ఛానెల్. వ్యర్థాలను సేకరించి రీసైకిల్ చేయడం గ్రీన్ ఛానెల్.

» చిన్న వయసులోనే విద్యార్థులకి ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల ఏర్పడే అనర్థాలను వివరించగలిగితే భవిష్యత్లో సమస్య తీవ్రతని తగ్గించినవారిని అవుతాము, సంక్షోభాన్ని నివారించగలిగిన వారం అవుతాము.

» మన నదులు, నీటి వనరులను ఎలా పునరుజ్జీవింప చేయొచ్చు అనే అంశంపై శ్రీ నరేంద్ర చుగ్ గారి ప్రసంగంలోని ముఖ్యాంశాలు.

» అనే ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వ ప్రజల సహకారంతో పూర్తిగా అడుగంటిపోయిన ఆగ్రాని బేసిన్ లో పునరుజ్జీవనం సాధ్య పడింది.

» వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా శ్రీ రాజేంద్ర సింగ్ గారి సహకారం, సూచనలతో ఈ ఆగ్రాని నదీ పునరుజ్జీవన ప్రాజెక్టు పురుడు పోసుకుంది.

» స్థానిక ప్రజల ఆలోచనలు వారి అభిప్రాయాలూ, అనుభవాలన్నీ కలగలిపి ఈ ప్రాజెక్టు అడుగు ముందుకుపడింది.

» అడవులు అంతరించిపోవడం, నదులు అడుగంటిపోవడం వల్ల స్థానిక ప్రజలు నీటి కోసం ప్రభుత్వాలపైన ఆధారపడే పరిస్థితి ఏర్పడింది అంతరించిపోయిన నదులని పునరుజ్జీవింపచేసిన శ్రీ రాజేంద్ర సింగ్ గారి కృషి గురించి అవగాహన కలిగించాక స్థానిక ప్రజలకి ఆగ్రాని నది పునరుజ్జీవనంపై భరోసా కలిగింది.

» ఆగ్రా నదీ పరీవాహక ప్రాంతాల్లో నది అంతరించిపోవడం వల్ల నీటి లభ్యత లేకపోగా అధికంగా బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలు కూడా అడుగంటిపోయాయి .కేవలం ఒకే ఒక ప్రాంతంలో నీటి లభ్యత ఉంది అంటే సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

» నదులనీ, అడవుల్నీ, మన పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన భాద్యత అని రాజ్యాంగం 51వ అధికరణం తెలుపుతుంది. అంతరించిపోయిన ఆగ్రాని నదిని పునరుజ్జీవింప చేయడానికి ప్రజల సహకారం కూడా ఉండాలని కోరడం, సమస్య సంక్షోభంగా మారి నీటి కరువు ఏర్పడడంతో ప్రజలు సానుకూలంగా స్పందించారు.

» పరిగెడుతున్న నీటికి నడవడం నేర్పు నడుస్తున్న నీటికి కూర్చోవడం నేర్పు కూర్చున్న నీటిని భూమిలోకి ఇంకడం నేర్పు అలా భూమిలోకి ఇంకిన నీటిని చాలా పొదుపుగా వాడుకో అని శ్రీ రాజేంద్ర సింగ్ గారు నేర్పిన సూత్రం తారక మంత్రంలా స్ఫూర్తినిచ్చింది.

» ప్రజలు తామంతటా తాము స్వచ్ఛందంగా ముందుకొచ్చి పనులు విభజించుకొని ఎవరిరెవరి పరిధిలో వారు చేయగలిగింది చేసి కేవలం మూడు నెలల వ్యవధిలో చెక్ డామ్ నిర్మాణం పూర్తి చేశారు. టీమ్ గా మేము కేవలం సమన్వయం మాత్రమే చేశాం, ప్రజలే ముందుకొచ్చి కార్యరూపం దాల్చేలా చేశారు.

» ఒకప్పుడు కేవలం ఒక పాయగా మాత్రమే ప్రవహించే నది ఈరోజు ప్రవాహంగా ఎలా మారింది, నీటి ఎద్దడిని ఎలా పరిష్కరించింది అనేది చుట్టు పక్కన గ్రామాల వారికి ఆశ్చర్యాన్ని కల్గించింది.

» ఎలాంటి చర్యలు చేపట్టారు అని తెలుసుకోవడం, వాటి అమలుపై చర్చించుకోవడం జరిగింది. తద్వారా ఇతర గ్రామాల ప్రజలు సైతం చైతన్యవంతులు అయ్యారు.


» ఈ స్ఫూర్తితో దిగువ ప్రాంతంలో కేవలం నాలుగు నెలల్లో ఏడు చెక్ డ్యామ్ ల నిర్మాణం జరిగింది.

### ఈ-సేవ కాంట్రాక్ట్ ఉద్యోగులను 'ఆప్కాస్' పరిధిలోకి తీసుకోవాలి

పదిహేడేళ్ళ నుంచి ఈ-సేవలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు చేస్తున్నవారు ఒక్కసారిగా రోడ్డునపడటం చాలా బాధాకరం. కరోనా విపత్తు మూలంగా లాక్ డౌన్ విధించిన క్రమంలో ఆ ఉద్యోగులకు గత అయిదు నెలలుగా జీతాలు కూడా చెల్లించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా అర్బన్ ఈ-సేవ కేంద్రాల్లో వివిధ ఉద్యోగాల్లో 607 మంది ఉన్నారు. వీరంతా నెలల తరబడి జీతాలు రాకపోవడం మూలంగా కష్ట నష్టాల్లోఉన్నారు. కుటుంబాలు పోషణకు ధీమా లేక... ఉపాధికి హామీ లేక ఆవేదనలో ఉన్నారు. వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామంటున్న ప్రభుత్వం- ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ ఉద్యోగాల్లో ఉన్నవారిని ఉపాధికి దూరం చేయడం, నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం భావ్యం కాదు. ఏపీ ఈ-(మీ) సేవ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తమ సమస్యను పార్టీ నాయకుల ద్వారా నా దృష్టికి తీసుకువచ్చారు. 17 సంవత్సరాల నుంచి ఈ-సేవ ఉద్యోగాలను నమ్ముకొని బతుకుతున్నారు. ప్రజలకు సంబంధించిన వందల సేవలను అందిస్తున్న ఈ-సేవ కేంద్రాలను, అందులోని ఉద్యోగుల పరిస్థితి గందరగోళపరచడం భావ్యం కాదు. ఈ-సేవ కేంద్రాల ద్వారా సేవా రుసుముల రూపేణా రూ.వేల కోట్ల ఆదాయం కూడా ప్రభుత్వానికి సమకూరుతోంది. ఈ కేంద్రాలకు సంబంధించిన విధుల్లో ఉన్న ఉద్యోగులను ఏపీ కార్పొరేషన్ ఫర్ ఔట్ సోర్ఫ్ సర్వీసెస్ (ఆప్కాస్) పరిధిలో తీసుకొని వారి ఉపాధికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆ ఉద్యోగుల విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

### హత్రాస్ కేసులో సి.బి.ఐ.దర్యాప్తు సరైన నిర్ణయం

ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ లో జరిగిన పైశాచిక అత్యాచార కేసు దర్యాప్తును సి.బి.ఐ.కి అప్పగించడం ద్వారా ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ సరైన నిర్ణయం తీసుకున్నారని జనసేన పార్టీ భావిస్తోంది. సి.బి.ఐ. విచారణ ద్వారా దోషులకు శిక్షపడుతుందని జనసేన విశ్వసిస్తోంది. ఆడబిడ్డలపై అత్యాచారాలు జరిగినప్పుడు కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గళం విప్పాలని జనసేన ఆదినుంచి కోరుకుంటోంది. ఆడపిల్లల జీవితాలకు ఈ సమాజం భరోసా ఇవ్వాలి. వారు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో జీవించే విధంగా ప్రభుత్వాలు గట్టి చర్యలు చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలుకి చెందిన సుగాలి ప్రీతి అనే బాలిక కేసులో జనసేన ముందుండి న్యాయం కోసం పోరాడుతున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. కర్నూలులో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు జరిపిన భారీ కవాతు కారణంగా ఈ కేసును సి.బి.ఐ.కి అప్పగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇంతవరకు సి.బి.ఐ. నుంచి ఈ కేసుపై అధికారిక ప్రకటన విడుదల కాలేదు. ఈ విషయంలో శ్రీ జగన్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. సుగాలి ప్రీతికి జరిగిన అన్యాయంపై వై.ఎస్.ఆర్.పార్టీ ఎం.పి. లు పార్లమెంట్ లో మాట్లాడాలి. అదేవిధంగా శాసనసభలో కూడా చర్చ జరగాలి. జాతీయ మీడియా కూడా ఈ కేసుకు తగినంత ప్రాధాన్యత ఇచ్చి దోషులకు శిక్షపడేలా కృషి చేయాలని జనసేన విజ్ఞప్తి చేస్తోంది.



## జనసైనిక్ పంచ్

మెంటే సౌజన్య ( జనసేన వీరమహిళ )

» నేను సెక్యూలర్నే...
నా మతాన్ని ముట్టుకోనంత వరకు...

నేను మితవాదినే...
నా అభిమాతాన్ని కించపరచనంత వరకు...

నేను నాస్తికురాలునే...
నా ప్రసాదన్ని తూలనాడనంత వరకు...

నేను కుల పిచ్చి లేనిదానినే..
నా కులాన్ని తొక్కనంత వరకు...

నేను నివురుగప్పిన నిప్పునే..
మా నాయకుడి జోలికి రానంత వరకు...

» ఎవరితోనో పొత్తులున్నాయని జనసైన్యం
జనసేన పార్టీ జెండా పట్టుకోలేదు..
జనసేనాని పవన్ కళ్యాణ్ గారితో కలిసి
రాబోయే భవిష్యత్తు వైపు దూసుకెళతాం..

» మన రోడ్లు - మనమే బాగుచేసుకుందాం.
మన చెప్పుతో - మనమే కొట్టుకుందాం.

### గ్రేటర్ హైదరాబాద్ కమిటీలకు పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆమోదం

జనసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 50 డివిజన్లకు పార్టీ కమిటీలను నియమించింది. ఈ కమిటీలను పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆమోద ముద్ర వేశారు. జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ఆధ్వరంలో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టి విజయవంతంగా పూర్తి చేసింది. గత కొన్ని వారాలుగా ఈ ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. కమిటీలు ఎంపిక... కార్యకర్తల అభీష్టం ప్రకారమే జరగాలని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఈ ఎంపికలు జరిపినట్లు పార్టీ రాష్ట నాయకులు శ్రీ ఎన్.శంకర్ గౌడ్, శ్రీ బి.మహేందర్ రెడ్డి, శ్రీ రామ్ తాళ్లూరి, గ్రేటర్ హైదరాబాద్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఆర్ రాజలింగం తెలిపారు.

## జనసేనాని, జనసేన నాయకులు నాగబాబు గారి గురించి మహిళల గురించి వై ఎస్ ఆర్ సి పి కార్యకర్తలు తప్పుగా మాట్లాడటం ఎంత మాత్రం తగదు.




జగ్గయ్యపేట ( జనస్వరం ) : ప్రముఖ చానెల్ తెలుగులో ప్రసారం అయ్యే అదిరింది షో లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి మీద జూనియర్ ఆర్టిస్ట్ గల్లీ బాయ్స్ రియాజ్ అనే వ్యక్తి ఒక కామెడీ స్కిట్ చేస్తే దానికి యాంకర్ గా చేస్తున్న శ్రీముఖి ని మరియు జడ్జ్ గా చేస్తున్న జనసేన నాయకులు నాగబాబు గారిని మరియు డాన్స్ మాస్టర్ జానీ గారిని ఆయన భార్య మీద వై యస్ ఆర్ సి పి కార్యకర్తలు తప్పుడు కథనాలు రాయటం అసభ్యంగా పోస్టులు పెట్టటం ఎంత మాత్రం తగదు అని జగ్గయ్యపేట జనసేన పార్టీ నాయకులు ఈమని కిషోర్ కుమార్ మండిపడ్డారు. పత్రికా ముఖంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇలా అనేక ప్రోగ్రామ్ లో చంద్రబాబుని అనుకరిస్తే లేనిది.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని అనుకరిస్తే లేనిది.. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని అనుకరిస్తే నేరమా.? అని ఆయన తెలిపారు. ఎన్టీఆర్, స్వర్గీయ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆ మాటకొస్తే, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ.. వంటి జాతీయ నాయకుల్ని అనుకరించిన సందర్భాలూ లేకపోలేదు. కానీ, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గారిని ఈ కామెడీ ప్రోగ్రాంలో అనుకరించడంపై వై సి పి కార్యకర్తలు ఇంతలా ఎందుకు దుమారం రేపుతున్నారో అర్థంకావట్లేదు అని ఆయన తెలిపారు. జీ ఛానల్‌ని బ్యాన్ చేసెయ్యాలంటూ వైసీపీ అభిమానులు సోషల్ మీడియాలో అర్థం పర్థం లేని గోల చేస్తున్నారు అని, గతంలో నాగబాబు గారు ఈటీవీ జబర్దస్త్ చేస్తున్నప్పుడు అందులో పవన్ కళ్యాణ్ గారిని అనుకరిస్తూ కూడా చాలా స్కిట్స్ వచ్చాయి అని, ఇప్పుడు 'అదిరింది' షోలో కూడా అలాంటివి వస్తూనే వున్నాయి అని, జస్ట్ ఓ సరదా సన్నివేశంగానే అనుకరణని చూడాలి తప్ప, అనవసర రాద్ధాంతం చేయడం అస్సలేమాత్రం సబబుగా లేదు అని, గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన వాయిస్‌ని ఎవరైనా ఇమిటేట్ చేస్తే మెచ్చుకునేవారు అని, కేసీఆర్ కూడా అంతే చంద్రబాబు అయినా అంతే ఈ విషయంలో వైఎస్ జగన్ గారు కానీ ఆయన అభిమానులు కానీ అంత సీరియస్‌గా తీసుకుంటానికి లేదు అని ఆయన తెలిపారు. ఇలాంటివి మరలా పునరావృతం అయితే ముందు ముందు చాలా తీవ్ర పరిణామాలకు దారి తీస్తుంది అని ఆయన హెచ్చరించారు.

## నర్సింగపల్లిలో మౌలిక సదుపాయాలు కల్పించండి : టెక్కలి జనసైనికులు



టెక్కలి (జనస్వరం) : టెక్కలి నియోజకవర్గం నర్సింగపల్లి పంచాయతీ సమస్యలపై ఎంపిడిఓ కార్యాలయంలో పరిపాలన అధికారి హెచ్ వీ రమణమూర్తికి జనసేన పార్టీ నాయకులు కూరాకుల యాదవ్, అట్టాడ శ్రీధర్ లు వినతిపత్రం అందజేశారు. టెక్కలి మండలం నర్సింగపల్లి పంచాయితీ నందు ఎస్సి కాలనీలో నివసిస్తున్న అనేక కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోక ఇబ్బంద్దులకు గురవుతున్నాయి. త్రాగు నీటి సదుపాయాలు లేక ప్రజలు అల్లాడుతున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్లక్ష్యం వలన అనేక వ్యాధులు ప్రబలుతున్నాయి. డ్రైనేజిలు లేక ఇళ్లలోని మురికి నీరు వీధుల్లోకి వ్యాపించి నిల్వ ఉండిపోవడంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. గ్రామ పెద్దలు పలుమార్లు ఈ సమస్యలపై గ్రామ అధికారుల వద్ద మొర పెట్టుకున్నా పట్టించు కోవటం లేదని వాపోతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## పార్టీ సభ్యత్వ నమోదుకు సిద్ధంగా ఉండాలి : టెక్కలి నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం




శ్రీకాకుళం ( జనస్వరం ) : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదుకు అందరూ సిద్ధంగా ఉండాలని జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గ నాయకులు కూరాకుల యాదవ్, అట్టాడ శ్రీధర్ లు నియోజకవర్గ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వంపై స్థానిక పార్టీ కార్యాలయంలో 2 రోజులు అవగాహన సమావేశం నిర్వహించారు. అధినేత పవన్ కళ్యాణ్ గారు పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న నేపథ్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ కార్యకర్తలతో వరుసగా ఈ సమావేశాలను 2 రోజుతో పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారమదం తో విర్రవీగడం సబబు కాదు___ దీపికా కడారిపై స్టేషన్ లో ఫిర్యాదు



మండపేట ( జనస్వరం ) : దీపికా కడారి అనే మహిళ సోషల్ మీడియా లైవ్ ల ద్వారా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద మరియు మెగా ఫ్యామిలీ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. దీనిపై పార్టీ నాయకులు మండపేట నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ గారిని సంప్రదించి జనసేన నాయకులు మరియు మెగాఫ్యామిలీ అభిమాన సంఘాల ఆధ్వర్యంలో మండపేట టౌన్ స్టేషన్ కు వెళ్లి ఎస్ ఐ తోట సునీత కు దీపికా కడారి పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. దీపికా కడారి అనే మహిళ చేసిన అనుచిత వ్యాఖ్యలకు మండపేట నియోజకవర్గం జనసైనికులు చాలాబాధకు గురి అవడంతో ఆమె పై చట్టరీత్య తగు చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ అధికార ప్రతినిధి శెట్టి రవి, చిరంజీవి ఫాన్స్ అధ్యక్షులు కొంతం నాగేంద్ర ప్రసాద్, పవన్ కళ్యాణ్ ఫాన్స్ అధ్యక్షులు గోళ్ళ శ్రీను, వరుణ్ తేజ్ ఫాన్స్ అధ్యక్షులు మోరం బాలాజీ, సత్తి శ్రీను, బొమ్మన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు, దుస్తులు పంపిణీ, ఆర్థిక సహాయం చేసిన జనసైనికులు



మాడుగుల ( జనస్వరం ) : మాడుగుల నియోజకవర్గం, కోటపాడు మండలం, గొల్లలపాలెం గ్రామంలో అనాధ పిల్లల పుట్టినరోజు వేడుకలు జరిపిన జనసైనికులు. ఈ సందర్భంగా గోల్డ్ గోవింద, బొట్ట పాలవెల్లి, కె మోహన్ కృష్ణ, వరహాలు రాజు, యస్ నాగరాజు, యమ్ పి రాజు, జి వి మూర్తి కలిసి అనాధలకు రెండేసి జతల బట్టలు, ₹3000 రూపాయల నగదు అందించారు. జనసైనికులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు సహాయం ఉన్న చోట ఆదుకోవడానికి జనసైనికులు ముందుంటారని అన్నారు. జనసైనికులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమాన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. కరోనా సమయంలో జనసేవ కార్యక్రమం ద్వారా ఎన్నో సేవలు చేశామని అన్నారు.


జన స్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com


## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl